ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14.04.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు హర్యానాలో వెయ్యి కోట్లకు పైగా విలువ గల పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.
2. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశం ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఇతరు ప్రముఖులు ఈ ఉదయం పార్లమెంట్ లో బాబా సాహెబ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.
3. కొత్త నేర చట్టాలు 21 శతాబ్దపు అతి పెద్ద సంస్కరణలని , పౌరులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చేలా న్యాయ వ్యవస్థ ను సశాస్త్రీయంగా తీర్చిదిద్దుతున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
4. తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాల్లో ఇకపై ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుంది.

**NEW - PM - HARYANA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్యానా పర్యటనలో భాగంగా ఈరోజు వెయ్యి కోట్లకు పైగా విలువ గల పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు చేశారు. దీనబంధు చోటురం థర్మల్ విద్యుత్ కేంద్రంలో 800 మెగావాట్ల విద్యుత్ యూనిట్ , ముకరాబ్ పూర్ లో కంప్రెస్డ్ బయోగ్యాస్ కేంద్రం , భారత్ మాలా ప్రాజెక్టు కింద 14 కిలోమీటర్ల రేవాడి బైపాస్ పనులను ప్రారంభించారు. హిస్సార్, అయోధ్య ల మధ్య తొలి వాణిజ్య విమానాన్ని ప్రధాని నేడు ప్రారంభించారు. హిస్సార్ విమానాశ్రయంలో అధునాతన ప్యాసింజర్ టెర్మినల్ , కార్గో సౌకర్యం,

ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ భవనం సహా ఇతర సౌకర్యాలు గల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ పనులకు 410 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని భావిస్తున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నాయాబ్ సింగ్ సైనీ కూడా పాల్గొన్నారు. హర్యానాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి దళితులకు , అణగారిన వర్గాలకు దీపావళి వంటిదని ప్రధానమంత్రి అన్నారు. బాబాసాహెబ్ ఆశయాలకు అనుగుణంగా శ్రీకృష్ణుడి జన్మభూమి నుంచీ శ్రీరాముని అయోధ్యకు విమానాలు ప్రారంభమయ్యాయను చెప్పారు. హర్యానా వికాసిత్ భారత్ లక్ష్య సాకారానికి కృషి చేయడం ఆనందంగా ఉందంటూ, ఇటీవల వక్ఫ్ చట్టంలో చేపట్టిన మార్పులు నిరుపేద ముస్లింలకు లబ్ధి చేకూర్చగలదని, గిరిజన భూములను పరిరక్షిస్తుందని చెప్పారు.

సౌండ్ బైట్ ... నరేంద్రమోదీ

NSD

**AMBEDKAR TRIBUTE - PARLIAMENT**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశం ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ , ప్రధానమంత్రి నరేంద్రమోదీ , లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రముఖులు ఈ ఉదయం పార్లమెంట్ భవన ఆవరణలోని బాబాసాహెబ్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభాపక్ష నేత జేపీ నడ్డా, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ , తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా , కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్లమెంటు సెంట్రల్ హాల్‌లోని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సాంఘీక, సంక్షేమ వేత్తగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ నేతగా అనేక రంగాల్లో కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. అణగారిన వర్గాల

పట్ల వివక్షను తొలగించేందుకు జీవితాన్ని దారబోసిన అంబేద్కర్ కు మరణాంతరం 1990 లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ప్రకటించారు.

**NSD**

## PREZ-AMBEDKAR JAYANTI

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంబేద్కర్ కు నివాళి అర్పి స్తున్నారు. బాబాసాహెబ్ తన స్ఫూర్తిదాయక జీవితంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించుకున్నారని పేర్కొన్నారు. తన అసాధారణ విజయాలతో ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ గౌరవాన్ని పొందారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే దేశం సామాజిక న్యాయ స్వప్నాన్ని సాకారం చేసుకోవడంలో అంకితభావంతో నిమగ్నమై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ నియమాలు , ఆదర్శాలు స్వావలంబన , అభివృద్ధి చెందిన భారతదేశ స్ఫూర్తికి బలాన్ని, వేగాన్ని ఇస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

### GUJARAT: DRUGS

భారత తీరక్షక దళం , గుజరాత్ ఉగ్రవాద వ్యతిరేక దళాలు సంయుక్తంగా చేపట్టిన దాడిలో 1,800 కోట్ల రూపాయలు విలువ చేసే 300 కిలోల మెథాంఫిటమైన్ మాదకద్రవ్యాన్ని పట్టి వేశారు. కోస్ట్ గార్డ్ కు అందిన రహస్య సమాచారం మేరకు నిన్న రాత్రి పొద్దు పోయాక అంతర్జాతీయ నౌక వాణిజ్య సరిహద్దు వద్ద జరి పిన ఆపరేషన్ లో ఐసిజి బృందాలు మాదకద్రవ్యాలను పట్టుకున్నాయి. విచారణ నిమిత్తం సరుకును పోర్బందర్ కు తరలించారు.

NSD

### AMIT SHAH: NEW CRIMINAL LAWS

కొత్త నేర చట్టాలు 21 శతాబ్దపు అతి పెద్ద సంస్కరణలని, పౌరులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చేలా న్యాయ వ్యవస్థను శాస్త్రీయంగా తీర్చిదిద్దుతున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అఖిలభారత ఫోరెన్సిక్ సైన్స్ సదస్సులో మాట్లాడిన మంత్రి , బాధితులకు సత్వర , సంతృప్త న్యాయం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దేశ న్యాయవ్యవస్థల పటిష్టం చేయడంలో ఫారిన్ సెక్స్ సైన్స్ కీలక పాత్ర వహిస్తుందని చెప్పారు.

**Byte అమిత్ షా**

NSD

**SC-GO:**

సుప్రీంకోర్టు ఆమోదం అనంతరం ఎస్సీల వర్గీకరణ అమలుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై విద్యా, ఉద్యోగాల్లో ఈ వర్గీకరణ అమలవుతుంది. 56 SC ఎస్సీ కులాలను మూడు గ్రూపులు గా విభజించి , రిజర్వేషన్లను అమలు చేస్తారు. గ్రూప్ A కు ఒక శాతం , గ్రూప్ B కి 9 శాతం , గ్రూప్ C కి 5 శాతం చొప్పున రిజర్వేషన్ అమలు అవుతుంది. దీన్ని అనుసరించి మొదట గ్రూప్-ఎ కు ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత లభిస్తుంది. తెలంగాణ శాసనసభ ఎస్సీ వర్గీకరణను గత నెల 18వ తేదిన ఆమోదించింది. ఈనెల 8వ తేదిన ఈ చట్టానికి గవర్నర్ ఆమోదం లభించింది.

**MSL**

**HAJ:**

తల్లిదండ్రులతో పాటు ప్రయాణించే మైనర్లకు వీసాల జారీని నిలిపివేయాలని సౌదీ అరేబియా తీసుకున్న నిర్ణయానికి ప్రతిస్పందనగా హజ్ 2025 కోసం 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల దరఖాస్తులను భారత హజ్ కమిటీ రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతదేశం అంతటా దరఖాస్తులు రద్దు చేసిన మొత్తం 291 మంది పిల్లలపై ప్రభావం చూపుతుంది. అయితే , ఈ దరఖాస్తుల్లోని ఇతర యాత్రికులు తమ హజ్ యాత్రను కొనసాగించవచ్చని కమిటీ స్పష్టం చేసింది.

**DESK**

**రష్యా - భారత్**

భారత రష్యాల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమై 78 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ టెలిగ్రామ్ సామాజిక మాధ్యమం ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో ద్వైపాక్షిక సంబంధాలు , వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడగలవన్న ఆకాంక్షను వ్యక్తం చేసింది. ఐరాస భద్రత సమితిలో భారత్కు శాశ్వత సభ్యత్వం విషయంలో రష్యా మద్దతునిస్తుందని మంత్రిత్వ శాఖ ప్రకటన పునరుద్ఘాటించింది.

ఇరు దేశాల మధ్య పరస్పర విశ్వాసం సహా అనేక ప్రాంతీయ , అంతర్జాతీయ అంశాలపై ఒకే రకమైన అభిప్రాయాలను కలిగి ఉన్నాయని , భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ల మధ్య 2024లో 2 శిఖరాగ్ర సదస్సులు జరగడం ఇరుదేశాలు భాగస్వామ్యానికి ఇచ్చే ప్రాధాన్యానికి తెలియచేస్తున్నాయని పోస్ట్ వ్యాఖ్యానించింది.

NSD

**REV. EQUADOR:**

దక్షిణ అమెరికా దేశం ఈక్వడార్ లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు డానియల్ నొబోవా తిరిగి ఎన్నికయ్యారు. 37 ఏళ్ల నొబోవా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కి సన్నిహితుడిగా పేరుబడ్డారు.

NSD

**FIJI EQK**

దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలోని ఫిజీ దీవుల్లో ఈ ఉదయం రిక్టర్ స్కేలుపై 6.3 తీవ్రత గల భూకంపం నమోదయ్యింది. భూ ఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రస్థానం

ఉందని స్థానిక భూవిజ్ఞాన కేంద్రం తెలిపింది. అయితే ఎటువంటి సునామీ హెచ్చరికలను జారీ చేయలేదు.

NSD

**MOHAL CHOKSI:**

13 వేల 5 వందల కోట్ల రూపాయల అక్రమ రుణాల కేసులో నిందితుడు పరారీలో ఉన్న డైమండ్ వ్యాపారి మేహుల్ చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్ట్ చేశారు. సిబిఐ అభ్యర్థన మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంకు స్కాంలో నిందితుడైన 65 ఏళ్ల చోక్సీని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

NEWS POOL

**ARCHERY WORLD CUP**

అమెరికా ఫ్లోరిడా రాష్ట్రంలో జరుగుతున్న 2025 ప్రపంచ విలువిద్యా పోటీల్లో మన దేశానికి చెందిన ధీరజ్ బొమ్మదేవర కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ టోర్నమెంట్లో ఒక బంగారు, ఒక వెండి, రెండు కాంస్య పతకాలతో భారత్ 4వ స్థానంలో నిలిచింది.

**NSD**

**REV. IPL T20 CRICKET**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నో లోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడతాయి. ఈ మ్యాచ్ మరికొద్ది సేపట్లో ప్రారంభమవుతుంది.

**NSD**

**REV.KHELO INDIA**

2025 ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు సంబంధించిన లోగోను మ్యాస్కాట్ ను ఈరోజు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ , కేంద్ర క్రీడా మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ విడుదల చేశారు. ఖేలో ఇండియాలో భాగంగా మే 4వ తేదీ నుంచి 15వ వరకు బీహార్ లోని వివిధ నగరాల్లో ఈ పోటీలు జరుగుతాయి.

NSD

**KAH** **DP-I**
**14.04.2025**

**NEW PM HARYANA**

Prime Minister Narendra Modi said, as the nation pays tribute to Baba Saheb, his ideals continue to guide the very soul of the government. Addressing a public meeting in Hisar in Haryana today, Mr. Modi said, for the past 11 years, Babasaheb's life, his struggle and his timeless message have been the cornerstone of the government's journey. Mr Modi said, each day, every decision taken, and every policy framed is a humble step in the direction shown by Dr. Ambedkar, which is a path of justice, inclusion, and dignity for all. The Prime Minister said, from the oppressed to the deprived, from tribals to women, from the poor to the marginalized his government's every effort is aimed at bringing transformation in their lives and turning their aspirations into reality. The Prime Minister paid homage to Baba Saheb Dr Bhim Rao Ambedkar and said his birth anniversary is like a "Diwali" for Dalits, the marginalised and backward communities. The Prime Minister said, working in line with the Babasaheb's mantra, flights have started from Shri Krishna's land to Lord Ram's Ayodhya." Prime Minister Modi said he is proud that Haryana is working with seriousness towards fulfilling the resolve of Viksit Bharat. **He defended recent changes to the Waqf law, stating they would benefit poor Muslims and protect tribal lands. The Prime Minister said discussions on the Waqf law began after several Muslim widows wrote to the government. He said that recent changes will stop the exploitation and Poor Muslims and backward Muslims will get their rights.**

Earlier, Prime Minister flagged off commercial flight from Hisar to Ayodhya and laid the foundation stone of the terminal-2 building at the

Hisar airport today. The new terminal project, valued at over Rs 410 crore, will feature a modern passenger terminal, a dedicated cargo facility, and an air traffic control building. Prime Minister said, before 2014, India had just 74 airports and this number has now crossed the 150. He also highlighted the success of the Centre's UDAN scheme, which has enabled thousands of Indians to fly for the first time.

Speaking on the occasion, the Haryan Chief Minister Nayab Singh Saini said, the launch of air services will greatly enhance regional trade, tourism and investment opportunities.

Prime Minister Modi also inaugurated and laid the foundation stones of development projects including 800 MW power unit of Deenbandhu Chhotu Ram Thermal Power Plant, Compressed Biogas Plant in Mukarabpur and over 14 km Rewari Bypass project under Bharatmala Project, at the cost of over one thousand crore rupees.

**<><><>VARIOUS SOURCES/1407 HRS.**

**KAH DP-I**
**14.04.2025**

**AMBEDKAR TRIBUTE - PARLIAMENT**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, Deputy Chairman of Rajya Sabha Harivansh, Leader of House in Rajya Sabha J P Nadda, Leader of Opposition in Rajya Sabha Mallikarjun Kharge, Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, Union Ministers and Members of Parliament and general public paid tributes to Dr B R Ambedkar at his statue in Parliament House complex today.

Lok Sabha Speaker Om Birla, Delhi Chief Minister Rekha Gupta, Union Ministers, Members of Parliament, Leaders of different political parties paid tributes to Dr Ambedkar at his portrait at the Central Hall of Samvidhan Sadan.

**<><><>**